
# చిటుకు రోగము

## Enterotoxaemia/Pulpy Kidney Disease



చిత్తూరు మరియు అనంతపురం జిల్లాల్లో కొంత మంది రైతులకు సన్న జీవాల (మేకలు, గొర్రెలు) పెంపకం అనేది ఒక ముఖ్యమైన వృత్తి. ఈ రెండు ప్రాంతాల్లో సన్న జీవాల పెంపకం ద్వారా దాదాపు 40 శాతం రైతు కుటుంబాలు ఉపాధి పొందుతున్నారు. మేకలు, గొర్రెల పెంపకంలో ఆదాయం పొందడానికి వాటికి ఎలాంటి వ్యాధులు రానివ్వకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలి. జీవాలను పరిశుభ్రమైన పరిసరాలలో ఉంచి, మంచి మేత, నీరు అందించాలి . మరియు ముందు జాగ్రత్త చర్యగా టీకాలు చేయించాలి. దీని వలన మంద ఆరోగ్యంగా ఉండి మరణాలు సంభవించకుండా ఉంటుంది.

ప్రతి ఏటా జీవాలలో వచ్చే రకరకాల వ్యాధుల వల్ల గొర్రెలు, మేకలను పెంచే కాపరులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో గడ్డి అందుబాటులో లేనందున, తక్కువగా తిని జూన్, జూలైలో తొలకరి జల్లులకు పొలాల్లో వచ్చే పచ్చగడ్డిని ఎక్కువగా తింటే చిటుకు వ్యాధి వస్తుంది. ఎండు గడ్డితో కూడా ఈ వ్యాధి రావచ్చు. దీన్ని గడ్డి రోగం, ముచ్చు వ్యాధి, పోటు రోగం, మెడ సరం వ్యాధి, నెత్తి పిడుగు వ్యాధి,తిండిపోతు వ్యాధిగా కూడా అంటారు. ఇది సోకిన కొంత సమయంలోనే పశువులు మరణిస్తాయి. అందువలన ఈ రోగాన్ని చిటుకు రోగం అని కూడా పిలుస్తారు.

### వ్యాధి కారణాలు:

ఈ రోగం బాక్టీరియా వలన వ్యాపిస్తుంది. జీవాలు ఉన్నవి ఉన్నట్టుగా చనిపోతాయి (ఎక్కువగా ఉదయం మరియు మధ్యాహ్నం సమయాల్లో). గొర్రెల్లో ఎక్కువగా, మేకలలో ఈ వ్యాధి అరుదుగా వస్తుంది. సంవత్సరం వయసులో ఉన్న కొదమలకు, ఎక్కువ మోతాదులో పాలు త్రాగే పిల్లలకు ఈ వ్యాధి సోకుతుంది. జీవాలకు ఇతర వ్యాధులు సోకినప్పుడు, వ్యాధి నిరోధక శక్తి తగ్గినప్పుడు, పరాన్నజీవులు ఎక్కువగా కడుపులో ఉన్నప్పుడు, ఎక్కువ గడ్డి మేసినప్పుడు ,పేగుల్లో కదలిక లేనప్పుడు ఈ వ్యాధి సోకుతుంది.

### వ్యాధి వ్యాప్తి:

- జూన్, జూలై మాసాల్లో వచ్చిన తొలకరి గడ్డి,దానాను ఎక్కువగా మేపినప్పుడు.
- పిల్లలకు పాలు ఎక్కువగా త్రాపినప్పుడు.
- పరాన్నజీవులు కడుపులో యెక్కువగా వున్నప్పుడు వస్తుంది

సన్నజీవాలు తొలకరి గడ్డి ఎక్కువ మేసినప్పుడు కొన్ని క్రిముల కారణంగా వాటికి కడుపు నొప్పి, ఉబ్బరము వచ్చి , ఆహారంలో ఒక రకమైన విషపదార్థం విడుదల అవుతుంది . ఈ కారణంగా సన్నజీవాలు మూర్చ వచ్చి ఎగిరి క్రింద పడి చనిపోతాయి.

### లక్షణాలు :

- జీవాల పేడ పలుచగా వుంటుంది, వాటికి కడుపులో నొప్పి ఉంటుంది, కాళ్ళతో పొట్టను తన్నుకుంటాయి.
- జ్వరం, వణకడం, తలను చెట్టుకు కాని, నేలకు కాని ఆనించి ఉంచుతాయి .
- జీవాలు కొన్నిసార్లు ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకుండా, పైకి ఎగిరి క్రింద పడి క్షణాల్లో మరణిస్తాయి.
- రాత్రిపూట ఆరోగ్యంగా ఉండి ఉదయాన్నే ఎక్కువ సంఖ్యలో మరణిస్తాయి.



## చికిత్స:

వైద్యము అందించే సమయం ఉండదు కాబట్టి లక్షణాలు గమనించి విరోచనాలకు, పొట్ట ఉబ్బరానికి ఆంటిబయోటిక్ మందులను జీవాలకు నోటి ద్వారా అందించాలి.

## నివారణ:



- జీవాలకు తొలకరి గడ్డి తక్కువ సమయం మేపాలి. కేవలం 4 గంటలు మాత్రమే గడ్డి మేపాలి .
- పాలు తక్కువగా త్రాగేట్టు చూడాలి.
- మేత నుండి దాణాకు దశల వారిగా మార్చాలి. దాణా తక్కువగా ఇవ్వాలి .
- కడుపులో ఉండే పురుగులకు నట్టల నివారణ మందులు త్రాపించాలి.
- నివారణగా క్రింది పట్టిక ప్రకారం టీకాలు వేయించాలి.

| టికామందు | సమయం | మోతాదు/ వయస్సు |
| --- | --- | --- |
| మశూచి (sheep and goat pox) | ఫిబ్రవరి | 3 నెలలు దాటిన పిల్లలకు మొదలుకొని 1 మి. లీ. చర్మం క్రింద |
| పి. పి. ఆర్. వ్యాధికి (ముసర వ్యాధి టీకా) | జనవరి | |
| గొంతువాపు(H S) | మార్చి/ఆగష్టు (సంవత్సరానికి రెండుసార్లు) | 3 నెలలు దాటిన పిల్లలకు మొదలుకొని 2.5 మి. లీ. చర్మం క్రింద |

- ప్రతి సంవత్సరం మే మాసంలో చిటుకు వ్యాధి టీకాలు (ET వ్యాక్సిన్) వేయించాలి.
- తప్పనిసరిగా 15 రోజుల తరువాత బూస్టర్ డోస్ వేయించాలి.


కురబలకోట ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్స్
మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
జంగాలపల్లి, కడప మెయిన్ రోడ్డు అంగళ్ళు పోస్టు,
కురబలకోట మండలం, చిత్తూరు జిల్లా - 517350
ఫోన్: 9666 259071

వాల్మీకిపురం ఫార్మర్ ప్రొడ్యూసర్స్
మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
పాత సొసైటీ బిల్డింగ్, బైపాస్ రోడ్డు
వాల్మీకిపురం మండలం, చిత్తూరు జిల్లా - 517299
ఫోన్: 9666 259071

నల్లమాడ మండల వ్యవసాయ ఉత్పత్తి దారుల
పరస్పర సహాయక సహకార సమాఖ్య లిమిటెడ్
సి ఈ ఓ పేరు; ఎన్ నర్సింహప్ప
ఫోన్ నెంబర్: 8886468544
మండల్: నల్లమాడ విలేజ్
అనంతపురం
పిన్ కోడ్: 515501

శ్రీ సిద్దేశ్వర వ్యవసాయ ఉత్పత్తి దారుల
పరస్పర సహాయక సహకార సంఘం
సి ఈ ఓ పేరు ; నాగేంద్ర
ఫోన్ నెంబర్: 9502466580
మండల్: గుడిబండ విలేజ్
అనంతపురం
పిన్ కోడ్: 515271